**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేదీ.14-12-2021.**

# మహిళా మిత్ర సభ్యులతో సమావేశమైన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్.,

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేయాలనే ఉద్దేశంతో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు 2017వ సంవత్సరం నుండి విజయవాడ నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో మహిళా మిత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, సమాజంలో మహిళలు ఎదుర్కొనే వివిధ సమస్యలకు పరిష్కారం చూపించడానికి మరియు మహిళా హక్కులను కాపాడి, మహిళల సమస్యలను తీర్చడానికి వారికి పూర్తి భరోసా కల్పించేందుకు ప్రయత్నం చేస్తారు.

ఈ సందర్భంగా ది. 14.12.2021వ తేదీన విజయవాడ పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ నందు ఈస్ట్ జోన్‌లోని "మహిళా మిత్ర" సభ్యులతో సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు విచ్చేసి, మహిళా మిత్ర సభ్యులు, మహిళా మిత్ర కో ఆర్డినేటర్స్‌తో సమావేశమై వారి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... 2017వ సంవత్సరంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్., గారు మహిళా మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని, అప్పుడు వారు డి.సి.పి.గా పని చేసినట్లు, వాసవ్య మహిళా మండలి శ్రీమతి డా॥ కీర్తి గారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి పనులను కూడా పక్కన పెట్టి వారు సమాజంలోని మహిళల రక్షణ కొరకు ఎటువంటి ప్రతిఫలం అశించకుండా స్వచ్ఛందంగా చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. కోవిడ్ సమయంలో కూడా మహిళా మిత్ర సభ్యులు పోలీస్ వారితో కలిసి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళా మిత్ర కార్యక్రమం ఏర్పాటు చేసి ఇందులో భాగంగా ప్రతి నెల పోలీస్‌స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌తో ఇద్దరు మహిళా మిత్ర సభ్యులు, మహిళా కో ఆర్డినేటర్స్‌తో పోలీస్ స్టేషన్ స్థాయిలో, డివిజన్ స్థాయిలో, కమీషనరేట్ స్థాయిలో మీటింగ్‌లను నిర్వహించి సమాజంలో మహిళలు, బాలికలపై జరిగే లైంగిక వేధింపులు, భార్యా భర్తల మధ్య వచ్చే వివాదాలపై కౌన్సిలింగ్ ఇవ్వడం, సైబర్ క్రైమ్ నేరాలకు పాల్పడినప్పుడు తీసుకోవలసిన చర్యల గురించి, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మహిళలకోసం రూపొందించిన దిశ యాప్ గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, మనం వాడే స్మార్ట్ ఫోన్ వలన జరిగే అనర్ధాలను, సైబర్ మిత్ర యాప్ గురించి మరియు సమాజంలో జరుగుతున్న వివిధ మహిళా సంబంధింత నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం తదితర అంశాలపై పోలీస్ కమీషనర్ గారు ఈ సమావేశంలో చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డి.సి.పి. శ్రీ హర్షవర్ధనరాజు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, వాసవ్య మహిళామండలి శ్రీమతి డా॥కీర్తి గారు, సెంట్రల్ ఏ.సి.పి. శ్రీ ఖాదర్ బాషా, దిశ ఏ.సి.పి. శ్రీ వి.వి.నాయుడు, ఈస్ట్ ఏ.సి.పి. శ్రీ విజయపాల్, ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్.ఐలు మరియు మహిళా మిత్ర సభ్యులు, మహిళా మిత్ర కోఆర్డినేటర్లు, వాసవ్య మహిళా మండలి సభ్యులు, ఫెసిలిటేటర్స్ మరియు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

--xx--